# ద మాస్టర్ మైండ్ పాఠశాలలో
# ఘనంగా బతుకమ్మ సంబరాలు





**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి అక్టోబరు 01:** సంగారెడ్డి పట్టణంలోని ద మాస్టర్ మైండ్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర అస్తిత్వమైన బతుకమ్మ పండుగ సంబరాలు పాఠశాల ప్రిన్సిపల్ బ్లేస్సి శేశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు పాఠశాలకు చెందిన విద్యార్థులు సాంప్రదాయ బద్ధమైన దుస్తులు ధరించి ఎంతో ఆసక్తిగా వేడుకల్లో పాల్గొన్నారు ఉదయం నుండి విద్యార్థినులు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను అందంగా తయారు చేసి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ శేశాంత్ వైస్ ప్రిన్సిపాల్ బ్లేస్సి ఉపాధ్యాయులు స్వప్న అనూష సానియా అర్చన భాగ్యలక్ష్మి పూజ దీపిక శోభ రాణి సరస్వతి శాలిని కవిత మాధవి లత మానస శేఖర్ తదితరులు పాల్గొన్నారు


# డిఎస్సీ లో ఐదవ ర్యాంకు
# సాధించిన పలిమెల మండల మేడి గడ్డ నాగరాజు

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పుల్ ప్రతినిధి అక్టోబరు 01:**పలిమెల మండల వనరుల కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగి గా కాంట్రాక్ట్ పద్ధతిలో సిఆర్పిగా విధులు నిర్వహిస్తున్న మేడి గడ్డ నాగరాజు ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన టిఆర్టి 2023 డీఎస్సీ పోటీ పరీక్షలలో భౌతిక రసాయన శాస్త్ర విభాగంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐదవ ర్యాంకు సాధించి భౌతిక రసాయన శాస్త్రం ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పిఆర్టియు తెలంగాణ మండల బాధ్యులు ఎల్కటి శరత్ ఆధ్వర్యంలో మేడి గడ్డ నాగరాజు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్ పసుల శంకర్ నేత పాల్గొని మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు అనే దానికి నిదర్శనమని మన సిఆర్పి నాగరాజు ని చూస్తే అర్థమవుతుందని అన్నారు. చదువుతో భవిష్యత్తు మారుతుందని నేటి యువత మన నాగరాజు ను స్ఫూర్తిగా తీసుకొని పోటీ పరీక్షలలో పాల్గొని వారి జీవితాలను ఉజ్వలమైన భవిష్యత్తు వైపునకు అడుగులు వేయాలని వారు ఉద్బోధించారు. అలాగే పలిమెల మండల సిఆర్పి గోనె సాయి కూడా సాంఘిక శాస్త్ర విభాగంలో ఎంపిక కావడం పట్ల



హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి జిల్లా కార్యదర్శి అంజం సిద్ధికి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ బాబు కళ్యాణి సాంబయ్య లచ్చిరెడ్డి మల్లేశం అనిల్ సునీత అఖిలేష్ మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది ఎంఐఎస్ స్వాతి సిఆర్పి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## తిరుమల లడ్డు కల్తీ వివాదంపై ఎలాంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 01:** మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమిరెడ్డి రాములు చిన్న కుమారుడు అంతర్జాతీయ వ్యాసకర్త కొమిరెడ్డి కపిల్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల లడ్డు కల్తీ పై రాసిన వార్త కథనం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల తిరుమల కల్తీ లడ్డు వివాదంపై తనదైన శైలిలో అత్యంత లోతుగా విశ్లేషణ జరిపిన ఆయన నిరాధార ఆరోపణలతో దశాబ్దాల చరిత్ర కలిగిన నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ ప్రత్యర్థిని చిత్తు చేయడానికి ఆడిన నాటకంలో భాగమే తిరుమల కల్తీ లడ్డు వివాదం అని అభివర్ణించారు. ఆంగ్ల పత్రిక ది హిందూ సెప్టెంబర్ 24 నాటి తన సంపాదకీయంలో ప్రజల సున్నిత మనోభావాలతో కూడిన శ్రీవారి తిరుమల కల్తీ లడ్డు వివాదం వైయస్ జగన్మోహన్ రెడ్డిని హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు చంద్రబాబు నాయుడు చేసిన ప్రయత్నం హేయమైనది గర్హనీయమైనదని అన్నారు. తిరుమల శ్రీవారి లడ్డు ఎలాంటి ఆధారాలు లేని వివాదమని తాజాగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో వ్యాసకర్త కొమిరెడ్డి కపిల్ వార్తా కథనం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది నిజాన్ని నిర్భయంగా మాట్లాడే కొమిరెడ్డి రాములు కు తగ్గ తనయుడు గా కపిల్ కొమిరెడ్డి అంతర్జాతీయంగా ఎన్నో పత్రికలకు వ్యాసాలు రాసి గొప్ప పేరు సంపాదించుకుంటున్నారు అని మెట్ పల్లి కొమిరెడ్డి రాములు వర్గీయులు చెబుతున్నారు

# సైక్లింగ్ పోలో లో
# కోరుట్ల గురుకుల విద్యార్థుల ప్రతిభ



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 01:** కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డు లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలు గంగాధర మండలం కురిక్యాల లోని ఎస్సార్ కాలేజీ లో జరిగిన సైక్లింగ్ పోలో ఆటలో రాష్ట్ర స్థాయిలో సీనియర్స్ లో బారులు మూడవ స్థానం గెలుపొందారు రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విద్యార్థులను గురుకుల ప్రిన్సిపాల్ బండి బాబు వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ మానస లు సర్టిఫికెట్లు షీల్డ్ అందజేశారు ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపల్ బండి బాబు మాట్లాడుతూ ఇలా ఉత్సాహంగా జాతీయ స్థాయిలో కూడా రాణించాలని విద్యార్థులను కోరారు వ్యాయామ ఉపాధ్యాయులు జగన్ అజయ్ లను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పిల్లి సుందర్ అన్న కుమారుడు పిల్లి సతీష్ (22) డెంగ్యూ జ్వరంతో హైదరాబాదులో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న అడ్డ గూడూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మృతునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు గజ్జెల్లి రవి బాలెంల అరవింద్ గూడెపు పరమేష్ గూడెపు నరేష్ కుతాటి గణేష్ గంగయ్య సోమయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు


## నేడు మహాదేవ్ పూర్ కాటారం మంథని మండలాల్లో ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి అక్టోబరు 01:** ఉదయం 8 గంటలకు మహాదేవ్ పూర్ లోని ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం కాటారం మండలంలో ఉదయం తొమ్మిది గంటలకు కాటారం మండలంలో కాటారం భూపాల్ పల్లి హైవే పై ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం గాంధీ జయంతి సందర్భంగా కాటారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని కాటారం హైవే పై మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉదయం పది గంటలకు ఆవిష్కరణ కార్యక్రమం మంథని మండలం లో మధ్యాహ్నం ఒంటి గంటకు మంథని శివ కిరణ్ గార్డెన్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నాలుగు మండలాల అంగన్ వాడిలకు సంబంధించిన పోషణ్ మహా కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు


## జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య అధ్యక్ష కార్యవర్గ సభ్యులను సన్మానించిన డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 01 :** నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండల కేంద్రంలో అతి పురాతనమైన పాటి హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా నూతన అధ్యక్ష కార్యవర్గం లోని ఆర్యవైశ్య నాయకులను ఘనంగా సన్మానించారు కమ్మర్ పల్లి ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడైన రమణయ్య ను జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి ఘనంగా సన్మానించిన పాటి హనుమాన్ ఆలయ వ్యవస్థాపకులు బెజ్జారపు మురళి రామాలయ వ్యవస్థాపకులు రుక్మయ్య కమ్మర్ పల్లి ఆర్యవైశ్య నాయకులు నల్ల గణేష్ గుప్తా ఆమెడ నరేందర్ గుప్తా రాజు వసంత్ మెట్ పల్లి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు మైలారం రాంబాబు నాయకులు బాశెట్టి హరీష్ చాడ చందు కట్కం శంకర్ పాంపట్టి అమర్ నాథ్ తాటి పాముల లక్ష్మీపతి గంప శ్రీనివాస్ దొంతుల లక్ష్మీనారాయణ ఎలిమి రవి కోట కిరణ్ ఎలగందుల జలంధర్ లక్ష్మీనర్సయ్య చాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సరస్వతి శిశు మందిరం స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 01:** కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం లో ముందస్తు బతుకమ్మ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా తీరొక్క బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించారు కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మాతాజీ లు ఆచార్యులు కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్ కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 01:** అడ్డ గూడూరు మండలం వెల్దేవి గ్రామ మాజీ సర్పంచ్ పిల్లి సుందర్ అన్న కుమారుడు పిల్లి సతీష్ (23) డెంగ్యూ వ్యాధితో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిజాల ప్రవీణ్ కార్యక్రమంలో ఉప్పల సైదులు శాంతి కుమార్ ఎల్లయ్య వెంకన్న పిల్లి గంగయ్య సోమయ్య,తదితరులు పాల్గొన్నారు

